# పరిపూర్ణ మూర్తి

బింగి సత్యనారాయణ



**ఇల్లంతా శోక సంద్రంలో మునిగి ఉంది. అమ్మ నాన్నా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇరుగూ పొరుగూ ఎంత ఓదార్చినా వారి దుఃఖానికి అడ్డుకట్ట వేయలేకపోయారు. పాతిక సంవత్సరాలు కళ్ళముందు ఎదిగిన కన్న కొడుకు భరత్ ఇక లేడనీ, రాడనే వాస్తవాన్ని జీర్ణించుకో లేకపోతున్నారు.**

భరత్ ఫొటో ముందు కూర్చుని అమ్మ గుండెలు బాదుకుంటూ ఏడుస్తున్న దృశ్యాన్ని, నిలబడి చూస్తున్నవారికి సైతం మనసుల్ని కదలించి వేస్తోంది. భరత్ దేశరక్షణే ధ్యేయంగా, దివారాత్రాలు దేశ సరిహద్దుల్లో పహారా కాస్తున్న సైనికుడు. ఆసేత హిమాచలం పక్కనున్న దేశం, పలుమార్లు కవ్వింపుగా కాలుదూసి, ఎట్టకేలకు ఎన్నిసార్లు భంగపడ్డా, మరో ప్రయత్నంగా దురాక్రమణ చేయనారంభిం చింది. అందులో భాగంగా నిన్నరాత్రి వారికెదురు నిలచి కొంతమంది శత్రు సైనికులను మట్టి కరిపించి, చివరగా ఆ భీషణ సంగ్రామంలోనే తన ప్రాణాలొదిలాడు.

భరత్ నాకన్న ఐదు సంవత్సరాలు చిన్నవాడు. నా ముందుగాని వాడి తర్వాత గాని ఎవరూ లేరు. చిన్నప్పటి నుండి వాడికి దేశమంటే ఎనలేని గౌరవం. రేడియో లోంచి దేశభక్తికి సంబంధించిన ఏదైనా పాట చెవిన పడితేచాలు ఉన్నచోటనే నిలబడి ఒళ్ళు మరచి విని ఉద్వేగ భరితుడయ్యే వాడు. ఏ ఒక్కరైనా దేశాన్ని కించ పరిచే విధంగా ఒక చిన్న మాటంటే చాలు ఎక్కడలేని ఆవేశానికి లోనయి, అన్నవారిని కడిగిపారేసేవాడు. అందుకే తెలిసినవారెవ్వరూ, వాడి ముందు దేశం గూర్చి చులకనగా మాట్లాడ సాహసించేవారు కాదు.

ఓసారి మా ఇంటికి ఓ దూరపు చుట్టం వచ్చారు. ఆ వచ్చినాయన మంచి ఒడ్డూ. పొడుగూ -కలిగి అజానుబావుడిలా ఉన్నాడు. నాన్నతో మాట్లాడుతున్న అతణ్ణి, భరత్ తదేకంగా చూశాడు. ముఖ్యంగా మాట్లాడుతున్న ప్పుడు కదిలే ఆ బుర్రమీసాల్నీ ఆ సందర్భంలోనే ఆయన మిల్రటీలో పనిచేస్తున్నారని తెలిసింది. ఆ విషయం తెలుసుకున్న భరత్ ఆయనతో ఇట్టే కలిసిపోయాడు. ఉన్న ఆ నాల్గు గంటలు యుద్ధంలో జరిగే సాహసాలు సంగతులు మొదలైనవి ఆసక్తిగా అడిగి తెలుసు కున్నాడు. ఆ తర్వాత సైన్యంలో ఎలా చేరాలో తెలుసుకున్నాడు. అప్పుడు వాడి వయస్సు పధ్నాలుగేళ్ళు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాలలోనే అకుంఠిత దీక్ష, పట్టుదలతో ఆర్మీలో చేరేవిధంగా తయారయ్యాడు. 'ససేమిరా' అన్న అమ్మా నాన్నని అతి బలవంతంగా ఒప్పించి సైన్యంలో చేరిపో యాడు. ఎప్పటికప్పుడు వాడి క్షేమసమాచారాలు ఉత్తర ప్రత్యుత్తరాలలో తెలుసుకునేవారము. ముఖ్యంగా అమ్మ నాన్న, టీవీలోనో, రేడియో లోనో న్యూస్ మాత్రం తప్పక వినేవారు. కాశ్మీరులో ఎక్కడైనా ఉగ్రవాదులు, మందు పాతరతో, చాటుమాటు దాడులు చేశారన్న వార్తలు వింటే చాలు వారి గుండెలు జారి పోయేవి. బిక్కుబిక్కు మంటూ ఫోన్ దగ్గరనే తచ్చాడుతూ ఉండేవారు. మనసులో వాడికి ఏమీ కాకూడదని దేవుణ్ని ఎన్నిసార్లు ప్రార్థించే వాళ్ళో వారికే తెలిసేది.

ఇంటి పక్కనున్న కామాక్షమ్మ పిన్నిగారి చేయి భుజం మీద సున్ని తంగా పడడంతో ఆలోచనల నుండి తేరుకు న్నాను. తను టీ, టిఫిన్ తయారు చేసుకొని వచ్చింది. శోకంలో ఉన్న మమ్మల్ని కాసింత ఎంగిలి పడేద్దామని చాలాసేపు బ్రతిమ లాడింది. కానీ ఆమె ప్రయత్నం ఫలించలేదు. ఎదురుగా చూశాను.

# అందగత్తెల మాటలకు అర్థాలే వేరులే!

'అద్దెకు ఇల్లు. అయితే బ్రాహ్మణులకు ఇవ్వబడదు' అనే బోర్డు పెట్టకపోయినా, ఇంటి యజమాని ఇదే సూత్రాన్ని పాటిస్తూ వుంటాడు. పెళ్ళవని అబ్బాయికేకాక, పెళ్ళవని అమ్మాయికీ అద్దెకు ఇల్లు దొరకడం కష్టం.

ఒక సినిమాలో హీరోహీరోయిన్లు భార్యాభర్తలుగా నటిస్తూ అద్దె ఇంట్లో దిగుతారు. ఆఖరి రీల్లో ఆ నటనే యదార్థమయిపోతుంది. అది వేరే సంగతి. ఇటువంటి బ్యాక్‌గ్రౌండ్ కలిగిన ఒక అమ్మడు గుట్టు ఇటీవల బట్టబయలు అయింది.

ఆమె లక్ష్మీపండిట్. ఆమె 'మిస్ ఇండియా' కిరీటం ధరించింది. ఆ పోటీలో పాల్గొనేవారు భారత జాతీయులయి వుండాలి.

అర్హతల ప్రకారం వారి వయసు 18 లోపు వుండ కూడదు, 23 దాట కూడదు. ఎత్తు కనీసం 5 అడుగుల 6 అంగుళాలు వుండాలి.

వివాహితులయి వుండకూడదు, విడాకులు తీసుకున్నవారయి వుండకూడదు.

ఈ అన్ని అర్హతలతోనూ లక్ష్మీపండిట్ మిస్ ఇండియా (పాండ్స్, ఫెమినా మిస్ ఇండియా పోటీలో విజేత) కిరీటం ధరించింది.

అయితే ఆమె వివాహితురాలని వెల్లడవడంతో 'కిరీటం' తీసేసి, 'బిరుదు' ని తిరిగి ఇచ్చేసింది.

'అప్సరసా ఇంత అబద్ధం ఎందుకు ఆడావు? అని అడిగితే "పెళ్ళికాని పిల్లకి ఇల్లు ఎవరు అద్దెకు ఇస్తారు. సిద్ధార్థమిశ్రా అనే 'మేల్ మోడల్'కి 'భార్య'నని చెప్పుకుని ఫ్లాట్ సంపాదించాను. అంతేకాని నేను కుమారినే" అని 'అసలు విషయం'(?) చెప్పింది లక్ష్మీ పండిట్.





ఇక ఇప్పుడు ఆ ఫ్లాట్ ఓనర్ తక్షణం ఖాళీ చెయ్యి అంటే "ఇటు మిస్ ఇండియా టైటిల్ పోయింది, అటు ఫ్లాట్ పోయింది" అంటూ లక్ష్మీ పండిట్ కన్నీళ్ళు పెట్టుకోవాలి!

**- ఏ. నైపుణ్య**

ఇంటినిండా మమ్మల్ని పరామర్శించటానికొచ్చిన ఊరి జనంతో నిండిపోయింది. అలా వచ్చిన ప్రతి ఒక్కరి కళ్ళూ వర్షిస్తున్నాయి. ఆ నీళ్ళు నిండిన కంటి చూపులు ఎక్కువగా భరత్ భార్య కమలపై పడుతోంది. భర్త ఫోటో పక్కనే గోడకు చేరగిలపడి శూన్యంలోకి వెర్రిచూపులు చూస్తూ కూర్చుంది. ఆమె ముఖం చూస్తే ఈ లోకంతో సంబంధం తెగిపోయినట్టనిపిస్తోంది. పెళ్ళయిన ఆరు నెలల లోపునే కట్టుకున్న వాడు తారల్లో చేరటం, నిండు నూరేళ్ళు తోడుంటానని చెప్పి, మధ్యలోనే తనని ఒంటరి చేసి వెళ్ళడం తలచుకుంటేనే ఎవరికైనా హృదయం చలించిపోవాల్సిందే!

తెలిసినవారు దగ్గరగా వచ్చి కమలని చూసి, జాలిగానో, సానుభూతిగానో నిట్టూర్చి వెళుతున్నారు. కమల పెళ్ళయిన కొద్దిరోజుల్లోనే మాతో ఇట్టే కలిసిపోయి, మమ్మల్ని తన అనురాగాప్యాయతలతో కట్టి పడేసింది. నిజం చెప్పాలంటే సోదరిలేని నాకు ఆ లోటును మరపింపజేసింది. నట్టింట లక్ష్మీదేవిలా కళకళలాడుతూ తిరగాడే తనూ.. రేపట్నుంచి... తలచుకుంటేనే ఎవరో బలవంతంగా గుండె పిండేసినట్టుగా ఉంది. అదీగాక తనిప్పుడు ఓ బిడ్డకు జన్మనివ్వబోతోంది. లోపలనున్న శిశువు బాహ్య ప్రపంచాన్ని చూడక ముందే, తండ్రి కన్ను మూయటం. ఈ లోకంలోకి త్వరలో వచ్చే ఆ శిశువు పిలిచేందుకు నాన్న లేడనే విషయం స్ఫురణకొస్తే చాలు నా గుండె బరువెక్కిపోతుంది. బైట ఆటో వచ్చిన చప్పుడయింది. అందులోంచి కమల తల్లిదండ్రులు దిగారు. ఇంట్లోకి వచ్చిన వారిని చూసిన అమ్మ నాన్న ఎదురుగా వెళ్ళి మీదపడి బోరుమన్నారు. కానీ వారు మాత్రం కాసింతయినా చలించక ముభావంగానే ఉండిపోయారు. కూతురి దగ్గరగా వెళ్ళి మెల్లిగా భుజం తట్టింది కమల తల్లి. కొన్ని క్షణాలకు ఆలోచనల నుండి తల తిప్పి పక్కనున్న తల్లిని చూసి కళ్ళనీళ్ళ పర్యంతమయింది. "ఇప్పుడేమయ్యిందని





# దంతాల విషయంలో జాగ్రత్తలు

★ దంతాలు (పళ్ళు) గట్టిదనానికి కాల్షియం, ఆరోగ్యానికి విటమిన్ సి,డిలు ఉన్న ఆహారాన్ని పుష్కలంగా తీసుకోవాలి.

★ స్వీట్స్ అతిగా తినరాదు. దీని వల్ల పళ్ళకు పదార్థం అతుక్కుపోయే ప్రమాదం ఉంది.

★ కూల్‌డ్రింక్స్ ఎక్కువగా తీసుకోకూడదు. దీనివల్ల దంత నిర్మాణం దెబ్బతినవచ్చు.

★ దంతధావనం ప్రతిరోజు వీలుగా ఉంటే ఉదయంతో పాటు సాయంత్రం కూడా చేసుకోవాలి.

★ ఏవైనా ఆహార పదార్థాలు తీసుకున్నప్పుడు చివరిలో మంచినీరు పుక్కిలించి ఉమ్మేయడం శ్రేయస్కరం.

★ బ్రష్ చేయడం పూర్తిచేశాక చూపుడు వేలుతో పళ్ళచిగుళ్ళను నెమ్మదిగా రుద్దాలి. దీనివల్ల దంతాలకు బ్లడ్ సర్క్యులేషన్ పెరుగుతుంది.

★ నోటి నుండి దుర్వాసన వెలువడితే పొదీనా ఆకులు నమిలి నీటితో పుక్కిలించాలి. కనీసం నెలరోజులకొకసారైనా మెత్తని ఉప్పు, నిమ్మరసం కలిపి పళ్ళుతోముకుంటే అవి తళతళా మెరుపునిస్తాయి.

★ పంటినొప్పి వ్యాధి ప్రాథమిక లక్షణం కనిపించిన వెంటనే డెంటల్ సర్జరీ చేసే గుర్తింపు పొందిన డెంటిస్టులను సంప్రదించటం మంచిది.

★ నోటిలో వేళ్ళు పెట్టడం, మరే ఇతర వస్తువులు పెట్టడంలాంటి అలవాట్లను మానుకోవాలి. లేదంటే దంతాలు చాలా అసహ్యంగా తయారవుతాయి.

**-డి. చందూవంశీ**

ఏడుస్తు న్నావు? ఏడవకు"

అన్నాడు నిల్చున్న కమల తండ్రి. కాసేపటికి భార్యతోపాటు విసురుగా బైటికి నడిచాడు. ఆయన మాటల్లో ధైర్యమో, ఓదార్పో నాకు తెలియలేదు కానీ, ఆ మాటలు మాత్రం కాఠిన్యంతో కూడినట్టున్నవని మాత్రం చెప్పగలను. ఇంతలో పక్కింటి బాబాయ్‌గారు వీధి గుమ్మం దగ్గర నిలబడి బైటికి రమ్మన్నట్టుగా సైగ చేశాడు. బయట వారగా ఒంటరిగా నిలబడ్డ అతని దగ్గరగా వెళ్లగానే, "ఆ పోరులో గాయపడిన మరో ఇద్దరూ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారని, వారూ ఈ రాష్ట్రానికే చెందినవారు కావటంతో, వీరి ముగ్గురిని ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు తీసుకు వస్తున్నారని, అక్కణ్నుంచి ఇక్కడికి వ్యాన్‌లో తీసుకు వస్తారని" చెప్పి వెళ్ళాడు.

అప్పుడు ఒక్కసారి చుట్టుపక్కలా కలయజూశాను గంట క్రితం లేని జనం తండోపతండాలుగా వచ్చారు. వారిలో ఎక్కువమంది చుట్టుపక్క లున్న గ్రామాలవాళ్ళే. ఓ గంట తర్వాత వ్యాను వచ్చి ఆగింది. దూరంగా చెట్ల నీడకు కూర్చున్న జనం ఒక్కసారిగా వ్యానుని చుట్టుముట్టారు. ఇంట్లోంచి అమ్మ నాన్న, నా భార్య పిల్లలు గబగబా పరిగెత్తుకొచ్చారు. వ్యానులోంచి ఇద్దరు జవానులు శవపేటికను కిందికి దించారు. ఎన్నోమార్లు సజీవుడై, విజయుడై

ఇంటికి వచ్చి ఆనందాను భూతిని పంచేవాడు. నిర్జీవుడుగా, నిస్త్రాణంగా ఉన్న

వాడ్ని చూసేసరికి అప్పటిదాకా నా మోములో కమ్ము కున్న విషాదపు మేఘాలు చాలసేపు వర్షిం చాయి. ఇంట్లోనివారందరూ పేటిక మీద పడి రోదిస్తున్న దృశ్యాన్ని చూసి, చుట్టుతా ఉన్న జనం మా కుటుంబ సభ్యులైనారు. వారిలో చాలామంది, "ఎంత గొప్ప జన్మ పొందాడురా! పుట్టిన జన్మకు సార్థకత చేకూర్చుకున్నా దురా! దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుడు. ఇతన్నికన్న తల్లిదండ్రులు నిజంగా అదృష్టవం తులు" అవి గ్రామ పౌరుడు మొదలు స్థానిక రాజకీయ నాయకుడి వరకు పొగడుతుంటే ఇలాంటివాడు నా తమ్ముడు కావడం నిజంగా నా పూర్వజన్మ సుకృతమని సగర్వంగా ఉప్పొంగి పోయాను.

ఓ మహానాయకుడి అంతిమయాత్రకు హాజరైనట్టుగా ఉన్న ఆ జనాన్ని చూస్తే జనతీర్థంలా బారులు సాగిన వారి మధ్యలో ప్రభుత్వ లాంఛ నాలతో వాడి అంత్యక్రియలు జరిగిపోయాయి. అదేరోజు సాయం త్రం డాబా మీదికి కూతురిని పిలిపించారు కమల తల్లిదండ్రులు. ఎందుకనో అటుగా వెళ్ళిన నాకు ఏవో మాటలు సన్నగా వినబడు తుంటే నిల్చున్న చోటే ఆగిపోయాను.

"కమలా! నీ బట్టలు వస్తువులు తీసుకో. ఇంటికి బయలుదేరుదాం" అన్నాడు దృఢంగా కమల తండ్రి.

"ఎందుకు?" అంది కమల.

"ఎందుకేమిటే వెర్రిదానా! ఇక్కడ నీకింకేం పని? అసలెవరున్నారని?" అని ప్రశ్నించింది తల్లి.

"అత్తయ్యా... మామయ్యా... బావ... అక్కయ్యా..."

"వాళ్ళుంటే?"

"...."

"కావాల్సినవాడే.. కలకాలం నీత ఉండాల్సినవాడే... కాటికెళ్ళాక ఇక్కడ నీకింకే పని చెప్పు?" అంది కమల తల్లి.

"అంటే" అంది కమల.

"అంటే నువ్వు మొదట నోరు మూసుకొ మాతోపాటు బయల్దేరు. ఆ తరవాత ఇం కళ్ళాక అన్ని విషయాలు తీరిగ్గా చెబుతాంగా! త్వరగా వెళ్ళి బట్టలు సర్దుకో"

"నేనెక్కడికీ రాను!" ఈసారి కమ స్వరంలో గాంభీర్యం ధ్వనించింది.

"దీనికి పిచ్చిగాని పట్టిందాండీ! చెపి వినదే. చూడు కమలా! మా మనసులో ఉ మాట ఇక్కడే చెబుతున్నాం విను. నిన్ను ఇక నుండి ఇంటికి తీసుకు వెళ్తాం. వెళ్ళగ ఏదైనా క్లినిక్‌లో నీ కడుపులో ఉన్నదా తీయించేసి, మరో సంబంధం చూసి చేస్తాం. ఇప్పటికైనా అర్థమైందా?" అ

కమల తల్లి.

"మళ్ళీ పెళ్ళా?" అంది విస్మయంగా. కాస్తంత దూరంగా కమల తండ్రి విసరుగా వచ్చి,

"పెళ్ళా అని ముసలిదానిలా దీర్ఘాలు తీస్తావే! అయినా నీకేమంత వయస్సు దాటిందని, మహా అయితే పాతికేళ్ళు లేవు. అందుకే మేము చెప్పి నట్టు విను. ఈ సంబంధం నేటితో తెగతెంపులు చేసుకుం టున్నాం. తెలిసిందా! త్వరగా బయల్దేరు" అన్నాడు కమల తండ్రి ముఖం చిట్లిస్తూ.

"నేను రాను" అంది కమల ఖచ్చితంగా.

"ఏంటీ రావా! అంటే ఇక్కడే ఉండి, ముండమోపిలా జీవితాన్ని వెళ్ళదీస్తానంటావా!" అంది ఆవేశంగా. తర్వాత తానే ఆవేశాన్ని అణచు కొని, "లక్ష్మీదేవిలా కళకళలాడే నీ మొఖాన్ని.. చూసిన కళ్ళతో అలా ఎలా చూడ గలమే. చూసినా కన్న మేము ఎలా తట్టుకోగలమే..." అని కొంగుతో కమల తల్లి కళ్ళద్దుకుంది.

"పెళ్ళయి పట్టుమని పదినాళ్ళు కాక ముందే కాళ్ళ పారాణి ఆరిపోతే అలానే ఉంటావా? చెప్పు. కమలా! ఒక్క విషయం మేము నిన్ను కన్న తల్లి దండ్రులమమ్మా. నీ మంచీ చెడ్డా ఏంటో మాకు తెలియదా! అందుకే మేము చెప్పినట్టు విని త్వరగా రెడీగా బయల్దేరుదాం" అన్నాడు బ్రతిమిలాడుతు న్నట్టుగా.

"...." నిల్చున్న చోటు నుండి ఒక్క అడుగు ముందుకు వేయలేదు కమల.

"కమలా! చివరిసారిగా అడుగుతున్నాము. వస్తావా? రావా? లేకపోతే నీ ఖర్మ అనుభవిస్తావు" తండ్రి స్వరంలో ఈసారి బెదరింపు. వారి మధ్య కాసేపు మౌనం రాజ్యమేలింది. నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ కమల,

"నేను రాలేనమ్మా! ఈ ఇంటిని వదలి రాలేను. కానీ మీకు మాత్రం ఒకమాట మాత్రం చెప్పగలను. ఆయనతో గడిపిన కొన్ని రోజులైనా ఎంతో అప్యాయత అనురాగాల్ని ఈ జన్మకు సరిపోయేంతగా పొందాను. కాని ఇప్పుడు ఈ ఇంటిని, ఆయనతో బంధాన్ని తెంచుకుని వస్తే ఒకరికి మామూలు భార్యగా మిగిలిపోతాను. కానీ అంతకంటే ఉన్నతమైన హోదాని మావారు కల్పించారు. అదే వీరపత్నిగా. అది చాలు ఈ జన్మకు. దేశం కోసం పోరాడిన ఒక వీరుడి భార్యగా గుర్తింపు కంటే ఇంకేం కావాలి. అదీ నా పూర్వజన్మల సుకృతంగానే భావిస్తాను. అదీగాక నేను ఒంటరిగా కాక, తన రూపాన్నీ నా కడుపులో ఉంచి వెళ్ళారు. రేపొద్దున్న ఆ రూపాన్ని చూసు కుంటూ హాయిగా ఈ జీవితాన్ని గడిపేయగలను. ఇంకో విషయం నాకు పుట్టే ఏ బిడ్డయినాసరే, ఆయన కోరిక ప్రకారం దేశం కోసం పోరాడే సైనికుడ్ని చేస్తాను" అంది ఉద్వేగంతో కమల. మళ్ళీ తనే,

"ఇక్కడ మీ కూతురుందనుకుంటే ఎప్పుడైనా వచ్చి చూసి వెళ్ళొచ్చు. అది కూడా మీకిష్టమయితే" అంది. ఆ మాటలు రుచించలేదో ఏమో వారు విసవిసా నడుచు కుంటూ మెట్ల మీద నిలబడ్డ నా వంక కొరకొరా చూసి నన్ను దాటి వెళ్ళిపోయారు. పూర్తిగా పైకి నడిచింది. కమల ఆకాశం వంక చూస్తోంది. ఆమె కళ్ళల్లో నీళ్ళు. పూర్ణ బింబంతో వెలుగుతున్న చంద్రుడ్ని చూస్తోందో లేక దాని పక్కన దేదీప్యమానంగా వెలుగుతున్న తారలో తన భర్తనే చూస్తుందో నాకు తెలియదు. కానీ ఆమె నాకిప్పుడు మామూలు స్త్రీలా గోచరించటం లేదు. ఉన్నత భావాలతో, మరొకరికి ఆదర్శంగా నిలిచే విశిష్ట వ్యక్తిత్వంతో కలగలిపిన ఆమె చూస్తే ఎవరెస్ట్ ఎత్తును మించిన ఒక "పరిపూర్ణ మూర్తి"గా కనిపించింది. ❋

---

### గురుదేవో మహేశ్వరః

## మీ సమస్యలకు పరిష్కారాలు

*ప్రస్తుతం సస్పెండ్‌లో ఉన్న నేను మరలా ఎప్పుడు మంచిగా నా గవర్నమెంటు జాబ్‌లో జాయిన్ అవుతాను?*

**- డి. సిద్ధు, నెల్లూరు**

పూర్తి చిరునామా లేనివారి ప్రశ్నలకు సమాధానాలివ్వబడవు.

***నేను ఆర్థికంగా, ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉండటానికి ఎంతకాలం పడుతుంది?***

**- బి. విష్ణుశర్మ, కరీంనగర్**

*5.5.2004 నుంచి ఆర్థికంగా, ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉండే అవకాశం ఉంది. అన్నిటికీ మీ మనస్సే కారణం*

***మా కొడుకు లోకేష్ మణికంఠ ఎమ్.ఎస్.సి.ఐ.టి, చెన్నై ఇంజనీరింగ్ కాలేజీలో చేరి 2003వ సంవత్సరంలో పాస్ అయ్యాడు. ఇప్పుడు 5, 6 నెలలుగా బెంగుళూరికి పోయి ఉద్యోగ ప్రయత్నము చేస్తున్నాడు. అతనికింకా ఉద్యోగము దొరకలేదు. దయచేసి ఇతనికి ఉద్యోగము ఎప్పుడు దొరుకుతుంది. అతని భవిష్యత్తు వివరాలు తెలుపగలరు. ఆశతో ఎదురు చూస్తూ ఉంటాము.***

**- ఎ. రామకృష్ణ, కలికిరి**

*మీ అబ్బాయికి జూన్ 2004 నుంచి ఆగస్టు 2004 లోపల చెన్నయ్‌లో ఉద్యోగం వచ్చే అవకాశం ఉంది. అయితే అది తాత్కాలికం.*

***మా మనవడు పుట్టినప్పుడు పెట్టిన పేరు 'వరదరాజుల నాయుడు' తర్వాత స్కూల్లో 'సునీల్' అని రాయించాము. న్యూమరాలజీ ప్రకారం ఆ పేరు బాగా లేదని సునీల్‌కణ్ణా అని మళ్ళీ మార్చాము. ఇప్పుడు మావాడు ఇంజనీరింగ్ చదువుతున్నాడు. అతని జన్మ నక్షత్రం తదితర వివరాలు పంపిస్తున్నాము. దయచేసి జాతకం పరిశీలించి అతని భవిష్యత్ తెలపండి.***

**- జె.వి. భూదేవి, విల్లుపురం**

*మీ మనవడు ఒక ఏడాదిగా సరిగా చదవడంలేదు. ఇతనికి జాతకం ప్రకారం 2009 నుంచి చాలా బాగుంటుంది. ప్రతి శనివారం శనిస్తోత్రం చదువుకోవడం మంచిది.*

**ఈ శీర్షికకు ప్రశ్నలను పంపేవారు, తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ, సమయం, నక్షత్రం, నివసించే ప్రాంతం వివరంగా రాసి మాకు పంపండి. వారం వారం మీ ప్రశ్నలకు సమాధానాలు ప్రచురిస్తాం.**

"**వేమనారాధ్యస్వామి**'గారు మీ సమస్యలకు ఉపాసనాబలంతో పరిష్కారాలు చెబుతారు.

**- ఎడిటర్**